
www.prajasakti.com
ప్రజాశక్తి
బుధవారం 19 ఏప్రిల్ 2023





బాలసదన్‌లో కలెక్టర్ పరిశీలన

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని ఐసిడిఎస్ కార్యాలయం సమీపంలోని అనాధ బాలల సంరక్షణ కేంద్రం శిశు గృహం బాలల సదన్‌లను మంగళవారం కలెక్టర్ ఎం హరి నారాయణన్ సందర్శించారు. శిశు గృహంలోని చిన్నారుల యోగక్షేమాలను సంరక్షకులను అడిగి తెలుసు కున్నారు. పిల్లలకు అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. వంటశాలను తనిఖీ చేశారు. చిన్నారులకు సకాలంలో పాలు, ఆహార పదార్థాలు అందించాలని, నిర్దేశించిన సమయంలోపు అన్ని వ్యాక్సిన్ లను వేయాలని సిబ్బందికి సూచించారు. కలెక్టర్ మాట్లాడుతూ చిన్నారులకు ఎక్కడా ఇబ్బంది లేకుండా మెరుగైన సేవలు అందించాలని, ఎటువంటి సమస్య వచ్చినా తన దష్టికి తీసుకురావాలని పేర్కొన్నారు. ఆయన వెంట ఐసిడిఎస్ పిడి సౌజన్య, ఏసిడిపిఓ అనురాధ, డిసిపిఓ సురేష్, బాలల సంరక్షణ అధికారి సమత, మేనేజర్ లక్ష్మి, సూపరింటెండెంట్ లక్ష్మీ ఉన్నారు.



'మేకపాటి' వ్యూహం ఫలించేనా..!

నెల్లూరు రాజకీయాల్లో తమ కంటూ ప్రత్యేక స్థానం ఏర్పాటు చేసుకున్న మేకపాటి రాజకీయ కుటుంబంలో ఒక తరం రాజకీయాలకు దూరమవు తోంది. 1983 నుంచి మేకపాటి కాంగ్రెస్, టిడిపిలో కొనసాగి తనకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. 2019లో మేకపాటి రాజమోహర్‌రెడ్డి ప్రత్యక్ష రాజకీయాలకు దూరమయ్యారు. 2023కి తమ్ముడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి దాదాపు దూరమైనట్లు కనిపిస్తున్నారు. ఇలాంటి సమయంలో తమ రెండో తరం రాజకీయ వారసులను రంగంలోకి తీసుకొచ్చేందుకు మేకపాటి కుటుంబం వ్యూహరచన చేస్తుంది. ఆత్మకూరు, ఉదయగిరి నియోజకవర్గాల్లో తన ప్రాభల్యం పెంచుకోవాలని చూస్తుంది. అధిష్టానం ఆ కుటుంబాన్ని ఆత్మకూరుకే పరిమితం చేయాలని చూస్తున్నట్లు తెలుస్తోంది. ఉదయగిరి నుంచి రచనారెడ్డి పేరు ముందుకు రావడంతో ఆపార్టీ నేతలు రగులుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో మేకపాటి రాజకీయం ఎలా సాగుతుందో చూడాలి..

- రచనారెడ్డి పేరుపై రగులుతోన్న నేతలు
- ఆత్మకూరుతోనే సర్దుకోవాలా ..
- మేకపాటి పెద్దతరం విశ్రాంతి

ప్రజాశక్తి-నెల్లూరు ప్రతినిధి

నెల్లూరు రాజకీయ కుటుంబాల్లో మేకపాటి రాజమోహన్‌రెడ్డి కుటుంబం ఒకటి. ఉదయగిరితో ప్రారంభమై, ఆత్మకూరు, నర్సరావుపేట, ఒంగోలు, నెల్లూరు వరకు విస్తరించారు. ఎక్కడ నుంచి పోటీ చేసినా తమకంటూ ప్రత్యేకతను చాటుకున్నారు. కాంగ్రెస్‌తో ప్రారంభమై, టిడిపి మీదుగా ఇప్పుడు వైసిపిలో ఉన్నారు. మేకపాటి రాజమోహన్‌రెడ్డి, మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఆ కుటుంబ రాజకీయాలను ముందుకు తీసుకొచ్చారు. ఆ తరువాత ఎన్నికల సమయంలో మేకపాటి గౌతమ్‌రెడ్డి ఆత్మకూరు ఎంఎల్‌ఏగా ఎన్నికయ్యారు. ఆయన మృతితో సోదరుడు మేకపాటి విక్రమ్‌రెడ్డి వచ్చారు. ఉదయగిరిలో చంద్రశేఖర్‌రెడ్డిని పార్టీ నుంచి బహిష్కరించడంతో ఆ స్థానాన్ని మేకపాటి నుంచి దక్కించుకోడానికి అనేక మంది ప్రయత్నాలు మొదలు పెట్టారు. మేకపాటి రాజకీయ ప్రస్థానం గమనిస్తే 1983లో ఉదయగిరి నుంచి తొలిసారి ఎంఎల్‌ఏగా మేకపాటి రాజమోహన్‌రెడ్డి పోటీ చేశారు. ఆ సమయంలో బిజెపి నేత ఎం.వెంకయ్య నాయుడు చేతిలో 20,500 ఓట్లతో ఓడిపోయారు. 1985 ఎన్నికల సమయంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి (క్రాంగ్రెస్) తన సమీప టిడిపి అభ్యర్థి కంభం విజయరామిరెడ్డిపై 15,513 ఘన విజయం సాధించారు. ఉదయగిరిలో మేకపాటి కుటుంబ హవా ప్రారంభమైంది. సొదరుడు మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఇక్కడ రాజకీయాలు చక్కబెట్టారు. 1999లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి ఉదయగిరి నుంచి పోటీ చేశారు. టిడిపి అభ్యర్థి కంభం విజయరామిరెడ్డి చేతిలో 4775తో ఓడిపోయారు. అప్పటి నుంచి 2004, 2009, 2012 (ఉప) 2019లో మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి విజయం సాధించారు. ఉదయగిరిలో మేకపాటి కుటుంబం రాజకీయంగా ఎదిగింది. ఇదే సమయంలో మేకపాటి రాజమోహన్‌రెడ్డి ఇతర ప్రాంతాల్లో ఎంపిగా పోటీ చేసి విజయం సాధించారు. 1996లో ఒంగోలు నుంచి టిడిపి ఎంపి అభ్యర్థిగా



మేకపాటి రాజమోహన్‌రెడ్డి



మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి



మేకపాటి విక్రమ్‌రెడ్డి



ఆదాల రచనారెడ్డి

మేకపాటి రాజమోహన్‌రెడ్డి పోటీ చేశారు. మాగుంట పార్థసారథి చేతిలో 50,060 ఓట్లతో ఓడిపోయారు. 1998లో మళ్లీ టిడిపి నుంచి రంగంలో దిగిన మేకపాటి, మాగుంట శ్రీనివాసులురెడ్డి చేతిలో 20,866 ఓట్లతో ఓడిపోయారు. 2004లో నర్సారావుపేట ఎంపిగా కాంగ్రెస్ నుంచి రాజమోహన్‌రెడ్డి పోటీ చేసి, టిడిపి అభ్యర్థి ఎం. లక్ష్మయ్యపై 86,255 ఓట్లతో గెలిచారు. 2009 మేకపాటి రాజమోహన్‌రెడ్డి నెల్లూరు ఎంపిగా పోటీ చేశారు. టిడిపి అభ్యర్థి వంటేరు వేణుగోపాలరెడ్డి పై 54,993 ఓట్లతో విజయం సాధించారు. ఆయన రాజీనామా చేసి, వైసిపిలో చేరడంతో 2012లో ఉప ఎన్నికలు జరిగాయి. రాజమోహన్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థి టి. సుబ్బిరామిరెడ్డిపై 2,91,745 ఓట్లతో ఘన విజయం సాధించారు. 2014 ఎన్నికల్లోనూ ఆదాల ప్రభాకర్‌రెడ్డిపై 12వేల ఓట్లతో విజయం సాధించారు. 2019 ఎన్నికల్లో వైసిపి ఆయనను పక్కనపెట్టి ఆదాల ప్రభాకర్‌రెడ్డికి అవకాశం కల్పించారు. అప్పటి నుంచి ఆయన పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఇదే సమయంలో ఆత్మకూరు నుంచి కుమారుడు మేకపాటి గౌతమ్‌రెడ్డి ఎంఎల్‌ఏగా గెలిచారు. ఆయనకు పరిశ్రమల మంత్రిగా అవకాశం ఇచ్చారు. గుండెపోటుతో మరణించిన విషయం తెలిసిందే. ఉప ఎన్నికల్లో మేకపాటి విక్రమ్‌రెడ్డి ఎంఎల్‌ఏగా గెలిచి కొనసాగుతున్నారు. మేకపాటి కుటుంబం ఆత్మకూరు, ఉదయగిరిలో తమ ప్రభావాన్ని కొనసాగిస్తుండగా, చంద్రశేఖర్‌రెడ్డిని పక్కనపెట్టడం, మేకపాటి కుటుంబంలో విభేదాలు రావడం తెలిసిందే.

'మేకపాటి' వ్యూహం ఫలించేనా..!

మేకపాటి కుటుంబంలో తొలితరం నేతలు రాజ మోహన్‌రెడ్డి, చంద్రశేఖర్ రెడ్డిలు రాజకీయ విశ్రాంతి తీసుకుంటున్నారు. తమ వారసత్వాన్ని ఉదయగిరి, ఆత్మకూరులో కొనసాగించేలా వ్యూహం రచిస్తున్నారు. ఇటీవల చంద్రశేఖర్‌రెడ్డిని వైసిపి సస్పెండ్ చేసింది. ఇక్కడ నుంచి చంద్రశేఖర్‌రెడ్డి కుమార్తె రచనా రెడ్డిపేరును ఆ కుటుంబం తెరపైకి తెచ్చింది. ఇది ఆ పార్టీ నేతలకు మింగుడుపడడం లేదు. మేకపాటి కుటుంబం నుంచి తమ వైపు తిప్పుకోడానికి అనేక మంది ప్రయత్నాలు చేస్తున్నారు. మెట్టుకూరు ధనుంజయరెడ్డి, మెట్టుకూరు చిరంజీవి రెడ్డి, వంటేరు వేణుగోపాల్‌రెడ్డి, చేజర్ల సుబ్బారెడ్డిలు ఇక్కడ నుంచి పోటీ చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పుడు ఉదయగిరి నుంచి మేకపాటి కుటుంబం దూరమైతే ఇతరులు చేతిలోకి వెళుతుంది. దీనిని తమ చేతుల్లో పెట్టుకోడానికి ఆ కుటుంబం వ్యూహరచన చేస్తున్నట్లు సమాచారం. ఇటీవల రాజమోహన్‌రెడ్డి, విక్రమ్‌రెడ్డిలు సిఎంను కలిశారు. ఆదాల రచనారెడ్డి పేరును ప్రస్తావించినట్లు సమాచారం. అందుకు ముఖ్యమంత్రి ఎలాంటి హామీ ఇచ్చినట్లు తెలియడం లేదు. మేకపాటి కుటుంబంలోని పెద్దలకు ఉన్న రాజకీయ చతురత ప్రస్తుత యువ నాయకత్వానికి లేదనేది వాస్తవం. ఈ క్రమంలో రాజమోహన్‌రెడ్డి తమ కుటుంబ ప్రాభల్యాన్ని కొనసాగించేలా వ్యూహం రచిస్తుండగా, అందుకు అధిష్టానం సహకరిస్తుందా? లేదా చూడాల్సి ఉంది. కేవలం ఆత్మకూరుకే మేకపాటి కుటుంబాన్ని పరిమితం చేస్తారనే ప్రచారం సాగుతోంది. ఏం జరుగుతుందో చూడాలి..



ధర్నా చేస్తున్న ఉద్యోగులు

ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి-నెల్లూరు

వైసిపి ప్రభుత్వం ఎన్నికలకు ముందు ఉద్యోగులకు, ఉపాధ్యాయులకు చేసిన హామీలను అమలు చేయాలంటూ నిరసన కార్యక్రమాలు చేస్తుంటే వారిపై అక్రమ కేసులు బనాయించి అరెస్టు చేయడం సరికాదని ఏపిజెఎసి అమరావతి సంఘం జిల్లా చైర్మన్ పెంచలరెడ్డి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట ఏపి జెఎసి అమరావతి ఉద్యమ కార్యాచరణ రెండవ దశ పోరాటంలో భాగంగా ఏపి జెఏసి అమరావతి సంఘం ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘ నేతలు ధర్నా చేపట్టారు. ఉద్యోగులకు జీతాలు, రిటైర్డు ఉద్యోగులకు పెన్షన్ ఒకటవ తేదీన అందజేయాలని డిమాండ్ చేశారు. ఏపి జెఎసి అమరావతి జిల్లా సెక్రటరీ జనరల్ ప్రసాద్ మాట్లాడారు. పలువురు ఉద్యోగ సంఘాల నాయకులు పాల్గొన్నారు.

పటిష్టంగా రెండో విడత భూ సర్వే

కలెక్టర్ ఎం హరినారాయణన్



మాట్లాడుతున్న కలెక్టర్ హరినారాయణన్

ప్రజాశక్తి-నెల్లూరు

జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం కింద జిల్లాలో రెండో విడత చేపట్టిన భూముల రీ సర్వే ప్రక్రియను పకడ్బందీగా చేపట్టాలని, తహసిల్దార్లు, మండల సర్వేయర్లదే పూర్తి బాధ్యతని కలెక్టర్ ఎం హరి నారాయణన్ స్పష్టం చేశారు. మంగళవారం కలెక్టరేట్లోని తిక్కన ప్రాంగణంలో రీ సర్వే, పలు రెవెన్యూ అంశాలపై జాయింట్ కలెక్టర్ కూర్మనాథ్, కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక, ఇంచార్జ్ జిల్లా రెవెన్యూ అధికారి పద్మావతి తో కలిసి సమీక్షా సమావేశం నిర్వహించారు. ంగా కందుకూరు, కావలి, ఆత్మకూరు, నెల్లూరు డివిజన్ లలో మొదటి విడత రీ సర్వే చేపట్టిన గ్రామాల్లో పనుల పురోగతిని డివిజన్ల వారీగా అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూమిలో సుమారు వందేళ్ల తర్వాత భూములకు హక్కు కల్పించడం, రక్షణ కల్పించాలనే లక్ష్యంతో ప్రభుత్వం చేపట్టిన రీ సర్వే ప్రక్రియకు అత్యధిక ప్రాధాన్యతనివ్వాలని, అధికారులు క్షేత్రస్థాయిలో రీ సర్వే పనుల పురోగతిని పరిశీలించి పనుల్లో వేగం పెంచాలన్నారు. రెండో విడతలో 62 గ్రామాల్లో రీ సర్వే చేపట్టనున్నట్లు చెప్పారు. ప్రధానంగా సర్వే రికార్డులను సిద్ధం చేయడం, అవసరమైన రెవిన్యూ పత్రాలను అందుబాటులో ఉంచుకోవడం, భూ హక్కు పత్రాలను తయారు చేయడం, వెబ్ లాండ్ 2.0 లో నమోదు చేయడం, హద్దురాళ్ళు నాటడం, సచివాలయాల్లో రిజిస్ట్రేషన్లు చేపట్టడం వంటి ఆరు దశలపై ప్రత్యేక దష్టి సారించి ఎక్కడా ఇబ్బందులు లేకుండా రీ సర్వే ను పూర్తిచేయాలన్నారు. చుక్కల భూముల సమస్యలు, స్మశాన వాటిక నిర్మాణం, అసైన్మెంట్ భూ సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలన్నారు. స్పందన అర్జీలపై ప్రత్యేక దష్టిసారించాలన్నారు. వచ్చిన అర్జీలే మళ్లీ మళ్లీ రాకుండా చూడాలన్నారు. భూముల మ్యూటేషన్లు, సర్వేకి సంబంధించి ఎఫ్ లైన్ దరఖాస్తులు ఎక్కువగా వస్తున్నాయని, వీటిపై ప్రత్యేక దష్టిసారించాలన్నారు. సమీక్షలో ట్రైనీ కలెక్టర్ విద్యాధరి, సర్వే ల్యాండ్ రికార్డుల ఏడి హనుమాన్ ప్రసాద్, ఆర్డీవోలు మలోల, కరుణ కుమారి, శీనా నాయక్, తహశీల్దార్లు సర్వేయర్లు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

మోడీ నిరంకుశ పాలనపై పోరు



కొనసాగుతున్న వామపక్షాల ప్రచార భేరి

ప్రజాశక్తి-నెల్లూరు

కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక నిరంకుశ విధానాలపై పోరాడి వచ్చే ఎన్నికల్లో మోడీని ఇంటికి సాగనంపాలని కోరుతూ సిపిఎం సిపిఐ రూరల్ మండల కమిటీల ఆధ్వర్యంలో జరుగుతున్న ప్రచార భేరి కార్యక్రమం నాటికి నాలుగో రోజుకు చేరుకుంది. మంగళవారం రూరల్ మండలంలోని కలివేల పాలెం, పెనుబర్తి, మాదరాజు గూడూరు, కాకుపల్లి గ్రామాలలో కొనసాగింది. కలివెలపాలెం గ్రామంలో ప్రచార భేరి కార్యక్రమాన్ని ప్రారంభించిన సిపిఎం కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు మాట్లాడుతూ నేడు బిజెపి పాలకులు మోడీ అమిత్ షా అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల వల్ల ధరలు విపరీతంగా పెరిగా యన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలన్నిటిని తమ అనుచరులైన గౌతమ్ అదాని, అంబానీలకు కట్టబెడుతూ దేశ ప్రజలపై భారాలు మోపుతు న్నారని,రైతులకు గిట్టుబాటు ధరలు కల్పించకుండా వ్యవసాయ రంగాన్నీ సంక్షోభంలోకి నెట్టారన్నారు. దేశంలో నీ ప్రజలను మత ప్రాతిపదికన విబజించాలని చూస్తున్నారని ముస్లిం లపై దాడులు హత్యలు చేస్తున్నార న్నారు. కార్యక్రమంలో సిపిఎం రూరల్ మండల కార్యదర్శి ఆలూరు తిరుపాలు, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు అల్లాడి గోపాల్, డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం వీ రమణ, సిపిఎం రూరల్ మండల కమిటీ సభ్యులు ఎ గ్గోలు భాస్కరు ఎం పెంచలయ్య, ఎం పుల్లయ్య, సిహెచ్ పెంచలయ్య, పాదర్తి. మస్తాన య్య, సిఐటియు నాయకులు డి సురేష్, డి, సంపత్, కాలేశా,గడ్డం. సీనయ్య, ఉన్నారు.



మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మాదాల వెంకటేశ్వర్లు

కాలేయ ఆరోగ్యంపై అవగాహన

నెల్లూరు : ప్రపంచ కాలేయ దినోత్సవాన్ని పురస్కరించుకొని మెడికవర్ వైద్యశాలలో కాలేయ ఆరోగ్యం పై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మంగళవారం నిర్వహించిన ఈ అవగాహన సదస్సులో గ్యాస్ట్రోఎంటరాలజీ అండ్ లాప్రోస్కోపిక్ సర్జన్ డాక్టర్. జి వరప్రసాద రావు మాట్లాడారు. మానవ శరీరానికి అత్యంత ముఖ్యమైన, సంక్లిష్టమైన అవయవాలలో కాలేయం ఒకటన్నారు. ఇది జీవక్రియ, రోగనిరోధక శక్తి ,జీర్ణక్రియ వంటి వాటికి దోహదం చేస్తుందన్నారు.ప్రపంచ ఆరోగ్య సంస్థ లెక్కల ప్రకారం కాలేయ సంబంధిత వ్యాధులు భారతదేశంలో మరణాలకు కారణమవు తున్నాయన్నారు.కాళ్లు ,చీలమండలలో వాపు, ఆకలి లేకపోవడం, వికారం, వాంతులు, జ్వరం, కామెర్లు, కడుపు నొప్పి, మూత్రం రంగులో మార్పు, పొట్ట చుట్టూ దురద వంటి లక్షణాలు ఉంటే అశ్రద్ధ చేయద్దన్నారు.

గ్రాడ్యుయేషన్ డే వేడుకలు

పొదలకూరు : పట్టణంలోని గాయత్రి విద్యామందిర్ లో మంగళవారం గ్రాడ్యుయేషన్ డే ఘనంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ వీరేపల్లి శ్రీనివాసులు రెడ్డి, కర స్పాండెంట్ చైతన్య కుమార్ రెడ్డి మాట్లాడారు. తమ స్కూల్ ఈ ఏడాది యూకేజీ పూర్తి చేసుకొని ఫస్ట్ క్లాస్‌కు, ఐదో తరగతి పూర్తి చేసుకొని ఆరో తరగతి కు వెళ్లే విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించి సర్టిఫికేట్లు అందజేశామన్నారు. అడ్మి షన్ల కోసం 9703035003 నెంబర్‌కు సంప్రదించాలన్నారు. ప్రిన్సిపాల్ చంద్రబాబు ఉన్నారు.

ఎస్‌పికి అభినందనలు

తోటపల్లిగూడూరు : జిల్లా ఎస్‌పిగా వచ్చిన తిరుమలేశ్వర రెడ్డిని మండలంలోని కోవెర పాళెం గ్రామ పంచాయతీ స ర్పంచ్, వైసిపి జిల్లా అధికార ప్రతినిధి తలమంచి సు రేంద్రబాబు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిశారు. ఎస్‌పిని ఆయన కార్యాల యంలో సురేంద్రబాబు కలిసి పుష్ప గుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

'ఆక్స్‌ఫర్డ్' విద్యార్థులకు గోల్డ్‌మెడల్

ప్రజాశక్తి -కందుకూరు : పామూరు రోడ్డులో ఉన్న ఆక్సఫర్డ్ ఒలంపియాడ్ స్కూల్ విద్యార్థులు సైన్స్ ఒలంపియాడ్ ఫౌన్‌డేషన్ మంగళవారం నిర్వహించిన పరీక్షల్లో 81 మంది విద్యార్థులు గోల్డ్ మెడల్స్ సాధించారు. విద్యార్థులకు అభినందన కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర్ రావు మాట్లాడుతూ గొప్ప విజయాలు సాధిం చాలంటే నిరంతర శ్రమ అవసరమని తెలిపారు. పాఠశాల డైరెక్టర్ బాల భాస్కర్ రావు, కాలేజీ డైరెక్టర్ బి.నరేంద్రబాబు, ప్రిన్సిపాల్స్ రామారావు, మల్లికార్జున, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



'కిమ్స్'లో అరుదైన శస్త్ర చికిత్స

ప్రజాశక్తి-నెల్లూరు : నగరంలోని కిమ్స్ వైద్యశాలలో 'డ్రగ్ కోటెడ్ బెలూన్' పద్ధతిన అరుదైన చికిత్సలు విజయవంతంగా నిర్వహించినట్లు ప్రముఖ కార్డియాలజిస్టు డాక్టర్ శ్రీనివాసరాజు పేర్కొన్నారు. మంగళవారం కిమ్స్ వైద్యశాలలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఆయన మాట్లాడుతూ కిమ్స్ వైద్యశాలలో ఆధునిక పద్ధతిలో రోగికి చికిత్సలు అందజేశామన్నారు. 2022 మే నెలలో బెంగుళూరులో ఛాతి నొప్పితో బాధపడుతున్న వ్యక్తికి స్టంట్ వేసి ప్రాణాలను రక్షించారన్నారు. అదే వ్యక్తికి ఈ ఏడాది మార్చి నెలలో ఛాతీ నొప్పి రావడంతో యాంజీయోగ్రాం పరీక్షలు చేయగా 90 శాతం మూసుకుపోయినట్లు వైద్యనిపుణులు గుర్తించారన్నారు. వైద్యుల సూచన మేరకు రోగి రక్తసంబంధీకులు కిమ్స్ వైద్యశాలకు ఏప్రిల్ నెల 10వ తేదిన తీసుకొచ్చారన్నారు. పరీక్షలు నిర్వహించిన తాను అధునాతన పరీక్షలు నిర్వహించి రక్తనాళాన్ని స్కాన్ చేసి మూసుకుపోవడానికి గల కారణాన్ని గుర్తించామన్నారు. వెంటనే డ్రగ్ కోటెడ్ బెలూన్ పద్ధతిన రక్తనాళంలో గడ్డ కట్టి ఉన్న దాన్ని పూర్తిగా కరిగిపోయి రక్తనాళం యధావిధిగా తెరుచుకొని రక్తప్రసరణ జరిగే విధంగా చికిత్సలు విజయవంతంగా పూర్తి చేశామన్నారు. డాక్టర్ శ్రీనివాసరాజును ఇతర కార్డియాలజిస్టులను, కార్డియాలజీ యూనిట్ సిబ్బందిని వైద్యశాల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ టి.గిరినాయుడు, మెడికల్ సూపరింటెండ్ డాక్టర్ ఎ.వి.రెడ్డి అభినందించారు.



మాట్లాడుతున్న వైద్యులు

విధి నిర్వహణలో అలసత్వం సరికాదు : కలెక్టర్

ప్రజాశక్తి-నెల్లూరు : రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ వైద్యానికి అగ్రతాంబూలం ఇస్తున్న నేపథ్యంలో వైద్యాధి .కారులందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని జిల్లా కలెక్టర్ యం. హరి నారాయణన్ ఆదేశించారు.మంగళవారం కలెక్టర్ ఛాంబర్‌లో వైద్యాధికారులు, ఐసిడిఎస్ అధికారులతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ విధానం దేశంలో ఎక్కడా లేని విధంగా రాష్ట్రంలోనే అమలు చేస్తున్నారని, అదేవిధంగా ఆరోగ్యశ్రీలో వివిధ రకాల చికిత్సలను చేర్చి పెద్ద ఎత్తున రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తుందన్నారు. పేద ప్రజల ఆరోగ్యం పై ప్రత్యేక దష్టి పెట్టి వివిధ రకాల పథకాలను అమలు చేస్తుందన్నారు. అందుకు తగ్గట్లుగా జిల్లాలోని వైద్యాధికారు లందరూ బాధ్యతాయుతంగా పనిచేయాలని సూచించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి డాక్టర్ పెంచలయ్య, డి సి హేచ్ ఎస్ రమేష్ నాధ్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్ జిల్లా ఇంచార్జి డాక్టర్ దయాకర్ , ఐ సి డి ఎస్ పి డి సౌజన్య, సి డి పిఒలు ఉన్నారు.



సమీక్షిస్తున్న కలెక్టర్

అధికారులు బాధ్యతగా పని చేయాలి : మానుగుంట

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :అధికారులు బాధ్యతగా పని చేయాలని ఎంఎల్ఎ మానుగుంట మహీధర్‌రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని రోళ్లపాడు, లింగపాలెం గ్రామాల్లో మంగళవారం గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రతి ఇంటికి వెళ్లిన ఆయన ప్రభుత్వం నుంచి వివిధ సంక్షేమ పథకాల ద్వారా ఇప్పటివరకు ప్రజలు పొందిన లబ్ధికి సంబంధించిన వివరాలను చదివి వినిపించారు. ఇంకా ప్రజలు చెప్పిన సమస్యలను విన్నారు. పొదుపు గ్రూపుల నిర్వహణ విషయంలో వెలుగు సిబ్బంది నిర్లక్ష్యంపై మండిపడ్డారు. లింగపాలెంలో పారిశుధ్యం మెరుగుదలకు ఎలాంటి చర్యలు తీసుకోలేదని, పంచాయతి కార్యదర్శి, విస్తరణా ధికారి తీరు బాగాలేదని అసహనం వ్యక్తం చేశారు. ఎంపిపి పొనుగోటి మౌనిక, జడ్పీటిసి ఇంటూరి భారతి, వైసిపి నాయకులు నాగిరెడ్డి వేణుగోపాల్‌రెడ్డి, నాగిరెడ్డి శివరామిరెడ్డి, వడ్లమూడి శ్రీను, గొర్రెపాటి సురేష్, వైసిపి నాయకులు, అధికారులు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.



పథకాలను వివరిస్తున్న ఎంఎల్ఎ

ఆహారం పంపిణీ

ప్రజాశక్తి -కందుకూరు : ఆకలితో ఉన్నవారి ఆకలి తీరుద్దాం వారి కళ్లల్లో ఆనందాన్ని చూద్దాం అనే నినాదంతో కందుకూరు వారి శ్రీరామ సాయి బాబా వెల్ఫేర్ సొసైటీ అన్నదాత సుఖీభవ కార్యక్రమంలో భాగంగా మంగళవారం దేసు ధనలక్ష్మి 2వ వర్ధంతి సందర్భంగా వారి కుమారుడు దేసు శ్రీనివాసులు సహకారంతో పట్టణంలోని స్వయంకషి మానసిక వికలాంగుల ఆశ్రమంలో పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేశారు. శ్రీరామ సాయిబాబా వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షులు రవ్వా శ్రీనివాసులు, చీదెళ్ల క్రష్ణ పాల్గొన్నారు.

ఇంటింటా ప్రచారం

ఉలవపాడు : ఉలవపాడు మండలం చాకిచేర్ల గ్రామ పంచాయతీలోని శ్రీ శ్రీ నగర్‌లో మా నమ్మకం నువ్వే జగన్ అనే కార్యక్రమం జరిగింది. గ్రామ సర్పంచ్ వి.విజయమ్మ, ఎంపిటిసి యస్ .మాధవ రావు, గ్రామ సమన్వయకర్త మధు రెడ్డి, సచివాలయ కన్వీనర్లు తోట రమేష్, బెల్లం సౌజన్య, సుదర్శి శ్రీధర్, తాటితోటి రమణమ్మ, దన్నసి భాస్కర్ ,సుధర్శి సుబ్రమణ్యం, దన్యసి కొండల్ రావు, శేశి రెడ్డి, సుధాకర్ రెడ్డి, మిరియం రమేష్, చిలుకోటి వెంకటేశ్వర్లు, దర్శి వెంకట రమణయ్య ఉన్నారు.

కొనసాగిన నిరసన

ఉలవపాడు :మండలంలోని సుబ్బరాయుడు సత్రం రైల్వే గేటు నెం177 వద్ద మంగళవారం 18వరోజు నిరసన దీక్షా శిబిరం కొనసాగుతుంది. మండుటెండలో వడగాలులను సైతం లెక్కచేయ కుండా నిరసన దీక్షా శిబిరాన్ని మహిళలు కొన సాగిస్తున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి రైల్వే గేట్ అండర్ పాస్ పనులు నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు.

ఘనంగా అభిషేకం

పొదలకూరు :స్థానిక శివాలయం చరిత్రలో గతంలో ఎన్నడూ లేని విధంగా రామ లింగేశ్వర స్వామికి మంగళవారం మాస శివరాత్రి సందర్భంగా అభిషేకం నిర్వహిం చారు. రుద్రాభిషేకం నిర్వహించారు. ప్రధాన అర్చకులు పిబిఎస్వి ప్రసాద్ స్వామి ఆధ్వర్యంలో శివ స్వామి, కుమారస్వామి కార్యక్రమాలను జరిపించారు.

పిఎసిఎస్ చైర్మన్‌గా వేణుగోపాల్‌రెడ్డి

రాపూరు : రాపూరు పిఎసిఎస్ అధ్యక్షుడుగా, సొసైటీ చైర్ పర్సన్ గా పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు సభ్యులుగా కేతా చిన వెంకురెడ్డి,మతకాల పెంచలయ్య కూడా బాధ్యతలు స్వీకరించారు. సొసైటీ కార్యాల యానికి చేరుకున్న వారికి సీఈఓ పెంచల నరసింహం బాధ్యతలు అప్పగించారు. అనంతరం సొసైటీ చైర్ పర్సన్ పాపకన్ను వేణుగోపాల్ రెడ్డి మాట్లాడారు. బాధ్యతగా పని చేసి సొసైటీ ని అభివద్ధి పథంలో ముందుకు తీసుకెళ్తానన్నారు. మండల జీసీఎస్ కన్వీనర్ దందోలు లక్ష్మీ నారాయణరెడ్డి, రాపూరు సచివాలయం కన్వీనర్లు మాదమల పిచ్చిరెడ్డి,దుమ్మాయి రమణయ్య, రాపూరు మాజీ సర్పంచ్ పి వెంకటసుబ్బయ్య,గుండు రాఘవయ్య, మురళి మోహన్ రెడ్డి ఉన్నారు.

డిగ్రీ ఫలితాల్లో 'వివేకా' విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి -కందుకూరు : నాగార్జున విశ్వవిద్యాలయం ఆదివారం ప్రకటించిన డిగ్రీ మూడో సెమిస్టర్ పరీక్ష ఫలితాల్లో వివేకా డిగ్రీ కళాశాల విద్యార్థులు మంచి ఫలితాలు సాధించినట్లు ప్రిన్సిపాల్ అబ్బూరి వెంకటేశ్వర్లు తెలిపారు. ఎంపిసిఎ గ్రూప్‌లో షేక్ సనీహ అంజు 89శాతం మార్కులు సాధించి ప్రథమ స్థానంలో నిలిచారన్నారు. ద్వితీయ స్థానం షేక్ దిల్షద్ 88శాతం సాధించారన్నారు. ఎంఎస్‌సిఎస్ గ్రూప్‌లో ఎం పద్మావతి 92శాతం, ద్వితీయ స్థానం బి రమ్య 89శాతం సాధించారన్నారు. బి కామ్ కంప్యూటర్స్ గ్రూప్‌లో ఎం ఓంకారమ్మ ఏక్.తజరిన్ 87శాతం సాధించారు. మ్యాథ్స్‌లో 100 శాతంసాధించిన విద్యార్థులు నలుగురు ఉనాన్రు. స్టాటిక్స్‌లో 100 కి 100 సాధించిన వారిలో ఒకరు ఉన్నారు. ఉత్తమ ఫలితాలు సాధిం చినవారిని బిఆర్ ఆక్స్‌ఫర్డ్ విద్యాసంస్థల చైర్మన్ ఉన్నం భాస్కర రావు, కరస్పాం డెంట్ బండి వెంకటేశ్వర్లు, డైరెక్టర్స్ బెజవాడ నరేంద్ర బాబు, బాల భాస్కర రావు ఉన్నారు.

'టిఆర్ఆర్' విద్యార్థుల జయకేతనం

ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం డిగ్రీ 3వ సెమిస్టర్ ఫలితాల్లో టిఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు అద్భుత ఫలితాలు ప్రిన్సిపాల్ ఎమ్ రవి కుమార్ తెలిపారు. గణితం, బోటనీ, స్టాటిస్టిక్స్, జూవాలజీ, ఆంగ్లం, చరిత్ర, ఉర్దూ, కంప్యూటర్ సైన్స్, డేటా సైన్స్, అర్ధశాస్త్రం సబ్జెక్ట్ లలో నూటికి నూరు శాతం ఉత్తీర్ణత, ఆక్వా కల్చర్ లో 94 శాతం, స్టాటిస్టిక్స్ లో 92 శాతం సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. బి ఎస్‌సిలో 90శాతం, బి కామ్‌లో 89శాతం, బిఎలో 83శాతం ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపాల్ తెలిపారు. కామర్స్ పేపర్లలో సిహెచ్ మేఘనకు 90 మార్కులు, కె త్రివేణి, వై ఆనంద్‌లకు 95 మార్కులు సాధించినట్లు తెలిపారు. చరిత్రలో ఎం వెంగమ్మకు 87 మార్కులతో ప్రథమ స్థానం, గణితంలో ఎపివిఎస్ ప్రణీత్, బి సాహితిలకు నూటికి నూరు మార్కులు, బోటనీలో 100శాతం ఫలితాలు వచ్చాయి. ఫిజిక్స్‌లో వంశీ, వసంతలకు 96 మార్కులు, కె శ్రీలేఖకు నూటికి నూరు మార్కులు, ఎకనామిక్స్‌లో బి. సందీప్ 80 మార్కులు, జి మౌనిక 75 మార్కులతో ముందు నిలిచారని తెలిపారు.

ప్రజా సమస్యలు పరిష్కరించండి : సబ్ కలెక్టర్

ప్రజాశక్తి - లింగసముద్రం : ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరి తగతిన పరిష్కరించేందుకు అధి .కారులు చర్యలు చేపట్టాలని కందుకూరు సబ్ కలెక్టర్ శోభిక ఆదేశించారు. మంగళవారం మండలంలోని పెదపవనిలో సబ్ కలెక్టర్ గ్రామస్తుల నుంచి అర్జీలు స్వీకరించారు. షేక్ బాషా,షేక్ జిలాని మరి కొంతమంది తాము గత 40 ఏళ్ల నుంచి సూమారు 20 ఎకరాల ప్రభుత్వ భూములను సాగు చేసుకున్నామని వాటిని గ్రామానికి చెందిన కొంతమంది ఆక్రమించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. తమకు పట్టాలు ఇప్పించాలని సబ్ కలెక్టర్‌ను కోరారు. గ్రామంలోని ఎస్‌టి శ్మశాన వాటికను ఆక్రమించి సాగుచేస్తున్నారని, ఆక్రమణలు తొలగించి శ్మశాన భూమిని విడిపించాలని ఎస్‌టిలు కోరారు. సర్వే నెంబరు 395-12లోని 3.50 ప్రభుత్వ భూమి ఆక్రమణలో ఉందని చెప్పడంతో వెంటనే స్పందించిన సబ్ కలెక్టర్ ఆక్రమణలో ఉన్న భూమి వద్దకు వెళ్లి పరిశీలించారు. వెంటనే తొలగించి తనకు తెలియజేయాలని రెవిన్యూ అధికారులను ఆదేశించారు. తహశీల్దార్ సుధాకర్, ఎంపిడిఓ శ్యాంబాబు, వైసిపి నాయకులు ఆర్. మాలకొండయ్య, రెవెన్యూ సిబ్బంది, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.




అర్జీలు స్వీకరిస్తున్న సబ్ కలెక్టర్

పాఠశాల వార్షికోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం :సమాజంలో విద్యార్థి పాత్ర ఎంతో కీలకమని, భావితరాలకు ఆదర్శంగా నిలవాలని పోలినేనిపాలెం మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మహేంద్ర పేర్కొన్నారు. మంగళవారం ఆ పాఠశాల వార్షికోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ బిడ్డలను తప్పనిసరిగా చదివించాలన్నారు. పాఠశాలలో చెప్పిన విషయాలతో పాటు ఇంటి వద్ద కూడా మంచి విషయాలను చెప్పాలన్నారు. తద్వారా భవిష్యత్తులో వారు మంచి పౌరులుగా ఎదిగేందుకు అవకాశం ఉంటుందన్నారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక ప్రదర్శనలు చేశారు. ఉపాధ్యాయులు కోటకొండ సామ్యేలు, నాగినేని సుమతి, రామ్మోహన్, సుబ్బారావు, స్థానికులు మాదాల రమణయ్య పాల్గొన్నారు.

అంబేద్కర్ జయంతి వేడుకలు

ప్రజాశక్తి-వలేటివారిపాలెం : మండల కేంద్రమైన వలేటివారిపాలెం పంచాయతి కార్యాలయం ఆవరణలో డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 132వ జయంతి వేడుకలు సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథిగా దక్షణభారత సమతసైనికదళ్ ఉపాధ్యక్షులు శాన్‌రెంజార్ల రాజేష్, హైకోర్టు న్యాయవాది కలిచెటి వెంకట్రావు, బ్లూవింగ్స్ ప్రెసిడెంట్ పులి మల్లికార్జున హాజరయ్యారు. వారు మాట్లాడుతూ అంబేద్కర్ చేసిన కృషిని కొనియాడారు. వలేటి వారిపాలెంలో గ్రంథాల యం ఏర్పాటుతో పాటు, మండల స్థాయిలో అంబేద్కర్ శిక్షణా కార్యక్ర మాలకు సహకరిస్తామని వక్తలు చెప్పారు. రాజేష్ అంబేద్కర్ జీవన విధానం, హక్కుల కోసం చేసిన పోరాటాల గురించి వివరించారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. కార్యక్రమాన్ని అంబేద్కర్ యువజన కమిటి ఆధ్వర్యంలో నిర్వహించారు.



మాట్లాడుతున్న వక్తలు

విశ్రాంత ఉద్యోగిపై ఫిర్యాదు

ప్రజాశక్తి-తోటపల్లిగూడూరు : మండలంలోని కోవెరపాలెం గ్రామానికి చెందిన విశ్రాంత వసతి గహ సంక్షేమ అధికారి (హెచ్ఎస్ఒ) గంగపట్నం వెంకట శివయ్యపై గ్రామస్తులు మంగళవారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. వెంకట శివయ్యపై గ్రామస్తుల మధ్య గొడవలు సష్టిస్తూ శాంతి భద్రతలకు విఘాతం కలిగిస్తున్నారని గ్రామస్తులు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. వెంకట శివయ్యనూ విచారించి చర్యలు తీసుకోవాలని గ్రామస్థులు కోరారు.

ఆర్థికసాయం అందించాలని అభ్యర్థన

ప్రజాశక్తి-కావలి : కావలి ముసునూరు ఫ్యాక్టరీ కాలనీలో నివాసముంటున్న గుర్రంకొండ సాగర్, చామంతిల కుమారుడు గుర్రంకొండ వినీత్ అనారోగ్యానికి అవసరమైన వైద్యానికి దాతలు ముందుకొచ్చి, ఆర్థిక సాయమందించి, తమబిడ్డ ప్రాణాలను కాపాడాలని వారి బంధువులు అర్థించారు. గత సంవత్సరం 2022, అక్టోబర్,16వ తేదీన కోవూరుపల్లి వద్ద జరిగిన యాక్సిడెంట్‌లో వెన్నుపూస దెబ్బతింది. చెన్నై విజయ హాస్పిటల్‌లో, చెన్నై గ్లోబల్ హాస్పిటల్‌లో ఇప్పటికే తాము వైద్యంకోసం చాలా ఖర్చు చేశామని, అయినప్పటికీ తన కుమారుడు కోలుకోలేదని ఉన్న ఇల్లు కూడా అమ్మేశామని వారు వాపోయారు. ఇంట్లోనే ట్రీట్మెంట్ జరుగుతుందని, డ్రెస్సింగ్ చేయడం లాంటివి జరుగుతుందని, ఇక ఖర్చు పెట్టే స్థితిలో తాము లేమని వారు తమ ఆశక్తతను తెలిపారు. ఎవరైనా దాతలు ముందుకు వచ్చి, తన కుమారుని వైద్యానికి ఆర్థికసాయం చేయాలని చేతులు జోడించి అడిగారు. దాతలు సహాయం కోసం 7981375857 ఈ నెంబరును సంప్రదించాలని వారు విజ్ఞప్తి చేశారు.



మాట్లాడుతున్న బాధితులు

పొగాకు వేలం కేంద్రంలో పరిశీలన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని డి.సి.పల్లి పొగాకు వేలం కేంద్రంలో మంగళవారం దక్షిణ తేలిక నేలల ప్రాంతీయ అధికారి ఎం.లక్ష్మణరావు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు పండించిన పొగాకు పంటకు మంచి ధరలు ఇచ్చి ఆదుకోవాలని కంపెనీ ప్రతినిధులను కోరారు. పొగాకు బేళ్లలో నెమ్ము లేకుండా ఇతరేతర అన్యపదార్థాలు ప్లాస్టిక్ వంటివి లేకుండా చూసుకోవాలన్నారు. గ్రేడింగ్ కండిషన్ విషయంలో తప్పనిసరిగా తగు జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. రైతులు పొగాకు ముక్క మరియు బేళ్ల వివరాలను ఫీల్డ్ అసిస్టెంట్ వద్ద నమోదు చేయించుకోవాలని, పొగాకు ముక్క, బిట్స్ ఒక బ్యారన్‌కు 500 కిలోలు మాత్రమే అనుమతించినట్లు, రెగ్యులర్ అమ్మకపు కోటాలో కలవదని ఇదిపూర్తి అదనపు కోటాగా పరిగణించబడిందన్నారు. మొదటి కోటా అమ్మిన వాళ్లు వారివద్ద ఉన్న పొగాకు ముక్కను 21శుక్రవారం రెండవ కోటాలో పెట్టుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో పొగాకు బోర్డు ఇన్‌ఛార్జి వేలం నిర్వహణ అధికారి ఎం.కిరణ్, కలిగిరి పొగాకు బోర్డు వేలం నిర్వహణ అధికా వి.మహేష్, ఫీల్డ్ ఆఫీసర్ ఆదర్శ్, బోర్డు సిబ్బంది పాల్గొన్నారు.



ఉపాధి హామీ పనులు పరిశీలన

ప్రజాశక్తి-ఉదయగిరి : ఉపాధి హామీ కూలీలు చేపడుతున్న పని ప్రదేశాలను పనులను ఎంపిడిఒ ఐజాక్ ప్రవీణ్ కుమార్ పరిశీలించారు. మంగళవారం స్థానిక చిన్న చెరువు పనులను ఎంపిడిఒ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీలు కొలతల ప్రకారము పని చేయాలని సూచించారు. ప్రభుత్వం రూ.257 నుండి రూ.272లకు రోజువారీ వేతనాన్ని పెంపుదల చేసినందున ఉపాధి కూలీలు ఈ విషయాన్ని గమనించి ఎక్కువ వేతనం పొందే విధంగా పని చేయాలన్నారు. వేసవి తీవ్రతను దృష్టిలో ఉంచుకొని ఉదయం 6 గంటలకే పని ప్రారంభించి ఉదయం 11 గంటల లోపు పనులు పూర్తి చేసుకోవాలని ఎండతీవ్రతను తప్పించుకోవాలన్నారు. గ్రూపుల వారీగా పనులు విభజించి ముందుగా మార్కింగ్ ఇచ్చి ఉపాధి కూలీలు పనులు చేసే లాగా టెక్నికల్, ఫీల్డ్‌అసిస్టెంట్లు తగినచర్యలు తీసుకోవాలని సూచించారు. పని ప్రదేశంలో తాగునీరు, నీడ ఉండే విధంగా ఏర్పాటు చేసుకోవాలని సిబ్బందికి తెలియజేశారు.

ప్రమాదాల నివారణపై అవగాహన

ప్రజాశక్తి-మర్రిపాడు : మండల కేంద్రంలో అగ్నిమాపక నివారణపై అవగాహన కోసం అగ్నిమాపక సిబ్బంది కరపత్రాలు, పోస్టర్స్‌ను పంపిణీ చేస్తూ ప్రజలకు అవగాహన కల్పించారు. స్థానిక నటరాజ క్లినిక్, ప్రభుత్వ ఆసుపత్రులను సందర్శించి అగ్ని ప్రమాదాలు జరిగే తీరును వివరిస్తూ, ఆసుపత్రిలలో ప్రమాదం సంభవించినప్పుడు భయబ్రాంతులకు గురికాకుండా అత్యవసర మార్గాలను ఉపయోగించాలన్నారు. గ్యాస్ వాడకంలో మహిళలకు తగు జాగ్రత్తలను తెలియజేస్తూ, సిబ్బంది గ్యాస్ అగ్ని ప్రమాదం జరిగినప్పుడు ప్రాక్టికల్‌గా మంటలను ఎలా అదుపు చేయాలో మహిళలచే చేయించారు. ఇళ్లల్లో నాణ్యమైన ఎలాక్ట్రిక్ వైర్లను మాత్రమే వాడాలని, కరెంటు లేని సమయంలో లిఫ్ట్ వాడరాదని సూచనలు చేశారు. వేసవిలో అగ్నిమాపక సిబ్బంది అగ్నిప్రమాదాల గురించి ప్రజలలో అవగాహన కల్పిస్తూ, స్కూల్, హాస్పిటల్, పెట్రోల్‌బంక్, గ్యాస్ గోడౌన్స్, పబ్లిక్ ప్లేసెస్‌లో మాక్‌డ్రిల్‌ను నిర్వహించారు. కార్యక్రమంలో అగ్నిమాపక అధికారి బి.పెంచలయ్య, డాక్టర్ వి.రమణారెడ్డి, ప్రజలు, మహిళలు పాల్గొన్నారు.

వాహనాల తనిఖీలు

ప్రజాశక్తి-వరికుంటపాడు : మండల కేంద్రమైన వరికుంటపాడులో మంగళవారం ఎస్ఐ విజయ్ శ్రీనివాస్ నేతృత్వంలో ముమ్మరంగా వాహనాల తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వాహనాలకు సంబంధించిన పత్రాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు. అతివేగం పనికిరాదని ఎంవి యాక్ట్ ప్రకారం నడుచుకోవాలని పలువురు వాహనదారులకు సూచించారు. హెడ్ కానిస్టేబుళ్లు రమణయ్య, నారాయణ, కానిస్టేబుళ్లు లోకసాని ప్రసాద్, సూర్య, ప్రతాప్ పాల్గొన్నారు.

టిడిపిలోకి విశ్రాంత ఏఈ శ్రీనివాసులు

ప్రజాశక్తి-కావలి : 25వ వార్డుకు చెందిన రిటైర్డ్ ఆర్అండ్‌బి అసిస్టెంట్ ఇంజనీర్ నాగిశెట్టి శ్రీనివాసులు మంగళవారం టిడిపి కార్యాలయంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి మలిశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర ఆధ్వర్యంలో మాలేపాటి సుబ్బానాయుడు నాయకత్వాన్ని బలపరుస్తూ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా సుబ్బానాయుడు మాట్లాడుతూ నాగిశెట్టి శ్రీనివాసులు పార్టీలో చేరడం చాలా ఆనందంగా ఉందని తెలియజేశారు. ప్రస్తుత వైసిపి విధానాల వల్ల, ఈ రాష్ట్రాన్ని సమర్థవంతంగా పాలించగల ఒకేఒక్క నాయకుడు చంద్రబాబు నాయుడు అన్న నమ్మకంతో ఈ పార్టీలో చేరుతున్నానని నాగిశెట్టి శ్రీనివాసులు వెల్లడించారు. మాజీ మున్సిపల్ చైర్మన్ పోతుగంటి అలేఖ్య, పట్టణ పార్టీ ఉపాధ్యక్షులు గుత్తికొండ కిషోర్ బాబు, యూనిట్ ఇన్‌ఛార్జులు కాస పారి, కుందుర్తి కిరణ్ కుమార్, ఏ వెంకటేశ్వర్లు నాయుడు, షేక్ మస్తాన్‌వలీ, కన్నేరు కమ్మిశెట్టి వెంకట రమణయ్య, కోసూరు సురేష్, పులిపాటి నరసింహారెడ్డి, గుండాలబ్రిగ నందకుమార్, గోపిశెట్టి సుబ్రహ్మణ్యం, పోలిశెట్టి మాలకొండయ్య, గుడ్లూరు వెంకటేశ్వర ప్రసాద్, నేలపాటి కొండలరావు, షేక్.సుభాని, ఎండ్లూరి కొండపనాయుడు, ఎండ్లూరి సురేష్, వల్లూరు చెన్నకేశవులు, పులివర్తి రాజశేఖరరావు, తదితరులు పాల్గొన్నారు.

నాడు-నేడు పనులపై సమీక్ష

ప్రజాశక్తి-ఎఎస్‌పేట : ఎఎస్‌పేటలోని విద్యాపరమైన కేంద్రంలో మంగళవారం మండ నాడు-నేడు కార్యక్రమంపై ఇంతవరకు జరిగిన పనుల నెలవారీ చేయాల్సిన పనుల గురించి చర్చించారు. కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి భాస్కర్, ఎంఇఒ జ్యోతి, వెలుగు ఎపిఎం, హెచ్‌ఎంలు పాల్గొన్నారు.

ముస్లిములకు ఎంఎల్ఎ ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-కావలి : కావలి ఎంఎల్ఎ రామిరెడ్డి ప్రతాప్ కుమార్ రెడ్డి రంజాన్ మాసం సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల్లో చెందిన ముస్లిములకు మంగళవారం సాయంత్రం తన ఇంటిలో "ఇఫ్తార్ విందు" అందజేశారు. రంజాన్ మాసంలో ఉపవాసాలుండి, సాయంత్రం భోజనాలు చేస్తారని, అల్లాంటి వారికి కనీసం ఒక పూటైనా భోజనం పెట్టాలనే కోరికతో ఈ విందు ఏర్పాటు చేశామని తెలిపారు. కార్యక్రమంలో పట్టణంలోని ముస్లిములందరూ పాల్గొన్నారు.

నేడు ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు

ప్రజాశక్తి-ఉదయగిరి : మాజీ ఎంఎల్ఎ బొల్లినేని వెంకటరామారావు ఉదయగిరి ముస్లిం సోదరులకు బుధవారం ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు మండల అధ్యక్షులు చింతలబోయిన బయన్న పేర్కొన్నారు. ఆయన మాట్లాడుతూ ముస్లిం సోదరులకు ఆత్మీయంతో చిన్న మసీదు ఆవరణలో ఇఫ్తార్ విందును ఏర్పాటు చేస్తున్నట్లు, మాజీ ఎంఎల్ఎ కంభం విజయరామిరెడ్డి, రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి మాజీ జెడ్‌పి చైర్మన్ చెంచలబాబు యాదవ్ హాజరౌతారన్నారు.

కడనూతలలో మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం, కడనూతల గ్రామానికి చెందిన పైడి హర్ష, సతీమణి పైడి ప్రియాంక సోమవారం రాత్రి ఆత్మహత్య చేసుకుని మృతి చెందింది. ఈ మేరకు పోస్టుమార్టం నిమిత్తం కావలి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ తరలించినట్లు బిట్రగుంట ఇన్‌ఛార్జి ఎస్ఐ ఆదిలక్ష్మి తెలిపారు.

నిత్యావసర సరుకులు పంపిణీ

ప్రజాశక్తి-కొడవలూరు : మండలం నార్త్ రాజుపాలెంలోని వినాయక కాలనీలో, కొడైబోయిన క్రిష్ణ అగ్నిప్రమాదం కారణంగా ఇల్లు కాలిపోయి సర్వం కోల్పోయిన గిరిజన కుటుంబాలకు జిల్లా జనసేన పార్టీ ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, జనసైనికులతో కలిసి నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమంలో జనసేన జిల్లా ఉపాధ్యక్షులు బద్దెపుడి సుధీర్, కార్యదర్శి ప్రశాంత్ గౌడ్, సాయి, షారూ, ఇబ్రహీం, మౌనేష్, షాజహాన్, కాసిఫ్, బుషి, సోహైల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజావ్యతిరేక విధానాలపై ఉద్యమించాలి

ప్రచారభేరి యాత్రలో సిపిఐ, సిపిఎం నాయకులు


ఇందుకూరుపేటలో...

ప్రజావ్యతిరేక నిరంతకుశ విధానాలపై మంగళవారం జిల్లా కౌలురైతు సంఘ నాయకులు గంటా లక్ష్మీపతి ఆధ్వర్యంలో మంగళవారం ఆత్మకూరు పట్టణంలోని జమ్మలపాలెం, వందూరుగుంట, నీళ్లట్యాంక్ సెంటర్ ప్రాంతాలలో ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గంటా లక్ష్మీపతి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలపై అనేక రకాలుగా భారం మోపుతూ ప్రభుత్వ రంగ పరిశ్రమలను ప్రయివేటు వారికి కట్ట బెడుతూ అడుగుతున్న మేధావులను ప్రజల ను అణిచివేయాలని చూస్తున్నారన్నారు.



కావలిలో...

ప్రజాశక్తి-ఇందుకూరుపేట : ప్రజా వ్యతిరేక, నిరంకుశ, మతోన్మాద కేంద్రంలోని బిజెపి ప్రభుత్వంపై ప్రజలందరూ ఏకథా టిగా ఉద్యమించి దేశాన్ని కాపాడుకోవాలని సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు పిలుపునిచ్చారు. మంగళ వారం లేబూరు గ్రామంలో వామపక్షాల ఆధ్వర్యంలో ప్రచారభేరి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజలకు కరపత్రాల అందిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం సిపిఎం మండల అధ్యక్షులు మైపాటి కోటేశ్వరరావు మాట్లా డుతూ దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రతివ్యక్తి గొంతెత్తి కేంద్ర ప్రభుత్వ దుర్మార్గాలను నిలదీయాల్సిన సమయం ఆసన్నమైందన్నారు. అదానీ, అంబానీ లాంటి అతిసంపనులకు దేశ సంపదను దోచిపెట్టడమే పనిగా మోడీ ప్రభుత్వం ఉందన్నారు. దేశ ప్రజలు ఇకనైనా మేల్కొని మోడీ నిరంకుశ పాలన నుండి బయటపడడానికి గళమెత్తాలనీ పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో రైతు సంఘం అధ్యక్షులు తిక్కవర ప్రభాకర్ రెడ్డి, సిపిఐ మండల అధ్యక్షులు షాన్వాజ్, కవులు రైతు సంఘం నాయకులు వెన్నువేను, కాంద్రాతి రవీంద్ర, కోముజుల వెంకటేశ్వర్లు, నరసింహులు ఎస్కే కరిముల్లా, రామచంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-ఆత్మకూరుఅర్బన్ : ప్రధాని మోడీని గద్దె దింపి దేశాన్ని కాపాడు కోవాలని కోరుతూ బిజెపి అనుసరిస్తున్న


అనంతసాగరంలో...

ప్రజాశక్తి-అనంతసాగరం : కేంద్ర ప్రభుత్వ ప్రజావ్యతిరేక విధానాలపై సిపిఎం నాయకులు మంగళవారం ప్రచారభేరి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భం గా సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మంగల పుల్లయ్య మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం సామాన్య ప్రజలపై అధిక భారాలు మోపుతూ పెద్దపెద్ద కార్పొరేట్ శక్తులైన అదానీ లాంటి వారికి ఊడిగం చేస్తున్నారని విమర్శించారు. మోడీ విధానాల వల్ల ప్రభుత్వం పూర్తిగా దెబ్బతినిందన్నారు. అలాగే బ్యాంకింగ్ వ్యవస్థ మొత్తం నష్టాల్లో నడుస్తుందని పేర్కొన్నారు. దేశంలో మైనార్టీలు, దళితులపై విపరీతమైన దాడులు జరుగుతున్నాయన్నారు. లౌకిక రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత దేశ ప్రజలపైన ఉందన్నారు. కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి అన్వర్ బాషా, నాయకులు వేము పెంచలయ్య, సంధాని, శామ్యూల్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-కావలి : వామపక్ష పార్టీల పిలుపు మేరకు మంగళవారం కావలి పట్టణం వెంగళరావునగర్ 22వవార్డు, పాత మసీదు, నవవికాస్ సెంటర్లో సిపిఎం ఆధ్వర్యంలో "ప్రచార భేరి" కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి పసుపులేటి పెంచలయ్య పాల్గొని మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రభుత్వరంగ పరిశ్రమన్నీ అందరికీ అన్నం పెట్టే వ్యవసాయాన్ని సైతం కార్పొరేట్లకు ధారాదత్తం చేస్తుందన్నారు. రాజ్యాంగానికి మూల స్తంభాలుగా ఉన్న ప్రజాస్వామ్య, లౌకికతత్వం, సామాజిక న్యాయం వంటి గొప్ప విలువలను ఈ ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. ఒకే దేశం, ఒకే భాష, ఒకే మతం, అంటూ పాలన చేస్తుందని ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ పాలనకు ప్రజలు బుద్ధి చెప్పాలన్నారు. సిపిఎం వెంగళరావు నగర్ ఏరియా కార్యదర్శి పసుపులేటి పెంచల నరసింహ, నాయకులు బోగిశెట్టి కిష్టయ్య, చెన్నయ్య, అన్వర్ భాషా, సిఐటియు పట్టణ కార్యదర్శి వై.కృష్ణ మోహన్, డివైఎఫ్ఐ నాయకులు కోటేశ్వరరావు, ప్రభాకర్, తదితరులున్నారు.



ఉపాధి హామీ చట్టానికి నిధులు పెంచాలి

- వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్

ప్రజాశక్తి-అనంతసాగరం

ఉపాధిహామీ చట్టానికి నిధులు పెంచాలని వ్యకాసంజిల్లా కార్యదర్శి ఎం.పుల్లయ్య డిమాండ్ చేశారు. మండలంలోని ఇనగలూరు గ్రామంలో గ్రామీణ ఉపాధి హామీ పని ప్రదేశంలో ఆయన మంగళవారం పర్యటించి కూలీలతో మాట్లాడారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ ఉపాధి హామీ చట్టానికి కేంద్ర బడ్జెట్లో కేంద్ర ప్రభుత్వం మొండి చేయి చూపిందన్నారు. కేవలం 63 వేల కోట్ల రూపాయలు మాత్రమే నిధులు కేటాయించి చేతులు దులుపుకుందన్నారు. ఉపాధి హామీ చట్టం పైన నరేంద్ర మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందన్నారు. ఈ చట్టం సక్రమంగా అమలు జరగాలంటే కేంద్ర బడ్జెట్లో 2 లక్షల 40 వేల కోట్ల రూపాయలు అవసరం ఉందన్నారు. అలాంటిది కేవలం రూ.63 వేల కోట్లు మాత్రమే కేటాయించిందన్నారు. మరోవైపున ఉపాధి హామీ చట్టాన్ని నిర్వీర్యం చేయడానికి పూనుకుందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో వ్యవసాయ కార్మికులకు 200 రోజులు పని దినాలు కల్పించి 600 రూపాయలు కూలి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాలో అమలు జరుగుతున్నటువంటి ఉపాధి పనుల్లో రెండు పూటలా మస్టర్ విధానాన్ని మానుకోవాలని తెలిపారు.

విద్యాసామగ్రి వితరణ

ప్రజాశక్తి-బిట్రగుంట : కడనూతల గ్రామంలోని ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కళాశాల ఎన్ఎస్ఎస్ విద్యార్థుల స్పెషల్ క్యాంప్‌లో భాగంగా 4వరోజు మంగళవారం కొండ బిట్రగుంట ఎస్‌సి, ఎస్‌టి కాలనీలోని ఎంపిపి పాఠశాలలోని విద్యార్థులకు విద్యాసామగ్రిని అందజేసినట్లు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పివిఎన్ రెడ్డి తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల అధ్యాపకులతో పాటు ఎన్ఎస్ఎస్ సమాన్వయకర్తలు, ఎ.కిరణ్‌కుమార్, వై.కిరణ్ కుమార్, ఎన్ఎస్ఎస్ విద్యార్థులు పాల్గొన్నారు.

పలు పాఠశాలల్లో ఎంఇఒ తనిఖీలు

ప్రజాశక్తి-ఉదయగిరి



మండలంలోని పలు పాఠశాలల్లో ఎంఇఒ షేక్ మస్తాన్ వలీ ఆకస్మికంగా చేశారు. మండల పరిధిలోని ఎంపిపిఎస్ గంగిరెడ్డిపల్లి, ఎంపిపిఎస్ మాసాయిపేట, మెయిన్ పాఠశాలల్లో ఆయన ఆకస్మిక తనిఖీ చేశారు. పాఠశాలల్లోని తరగతుల వారీగా విద్యార్థుల అభ్యసన పఠన సామర్థ్యాలను నైపుణ్యాలను పరిశీలించారు. ప్రతిరోజు అన్ని తరగతుల విద్యార్థులు వర్క్‌బుక్స్, హోంవర్కులు పూర్తి చేశారా.. లేదా.. అని ఉపాధ్యాయులు తప్పనిసరిగా గమనించాలన్నారు. అనంతరం పాఠశాలల్లోని మనబడి నాడు-నేడు ఫేస్ 2 పనులను పరిశీలించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం నిర్మాణంలో ఉన్న గోడలకు స్లాబ్‌లకు వాటర్ క్యూరింగ్ చేయాలన్నారు. పనులను నాణ్యతతో త్వరితగతిన పూర్తి చేయాలని పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, నాడు-నేడు కమిటీ సభ్యులకు సూచించారు. మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. 20వ తేదీ నుండి జరుగుతున్న సమ్మేటివ్ అసెస్మెంట్ 2, సిబిఎ క్లాస్‌రూమ్ బేస్ అసెస్మెంట్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధమయ్యే విధంగా ఒఎంఆర్ షీట్స్‌లోని బబుల్స్‌ను పూర్తి చేసే విధంగా ఉపాధ్యాయులు తగు సూచనలు సలహాలు ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు వాలంటీర్ జ్యోతి, రామకృష్ణ పాల్గొన్నారు.

ముస్లిం మత బోధకులకు నగదు అందజేత

ప్రజాశక్తి-ఆత్మకూరు అర్బన్

పవిత్ర రంజాన్ మాసం సందర్భంగా ఆత్మకూరు పట్టణంలోని మసీదులలో నిత్యం అల్లా ధ్యానంలో ఉంటున్న మత బోధకులకు ఆత్మకూరు యువ నాయకుడు బొమ్మిరెడ్డి నగదు పారితోషకం అందజేశారు. సోమవారం ఆత్మకూరు పట్టణంలోని పది మసీదులు ఉన్నాయని ఆ మసీదులలో 30మంది మత బోధకులకు ఒక్కొక్కరికి రూ.2వేల చొప్పున రూ.60వేలను పారితోషకంగా అందజేశారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న బోధకుడికి రూ.4వే అందజేశారు. ఈ సందర్భంగా బొమ్మిరెడ్డి తారకనాథరెడ్డి మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి ఆశయాలను కొనసాగిస్తున్నానని తెలియజేశారు. అనంతరం మత బోధకులు తారక్‌నాథ్ రెడ్డిని అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంతి ఉపాధ్యాయులు సాదిక్ హుస్సేన్, మత పెద్దలు పాల్గొన్నారు.

నిందితుడిని తక్షణమే అరెస్టు చేయాలి

ప్రజాశక్తి-వరికుంటపాడు

మండలంలోని తూర్పు చెన్నంపల్లి గ్రామంలో ఇటీవల ఆశా వర్కర్‌పై అఘాయిత్యానికి పాల్పడిన కామాంధుడు తిపిరబోయిన లక్ష్మీనారాయణను తక్షణమే అరెస్టు చేసి కోర్టుకు హాజరు పరచాలని మంగళవారం జిల్లా సిఐటియు మహిళా నాయకురాలు, జిల్లా ఆశా కార్యకర్తల సంఘం అధ్యక్షురాలు దుగ్గిరాల అన్నపూర్ణమ్మ స్పష్టం చేశారు. తొలుత డాక్టర్‌ను కలిసి సమస్యను వివరిస్తూ నిందితుడిని శిక్షించేంత వరకు ఆశ కార్యకర్తలు హాస్పిటల్‌కు వస్తారు కానీ, అరెస్టు చేయనంత వరకు విధులకు హాజరుకారని వివరించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ నిత్యం రేయనక పగలనక విధులు నిర్వహించే ఆశా కార్యకర్తలకు రక్షణ కరువైందన్నారు. పరిస్థితులు ఇలానే కొనసాగితే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించారు. కేవలం అంబులెన్స్ ఆలస్యంగా రావడంతోనే ప్రయివేటు కారులో గర్భిణీని హాస్పిటల్‌కు తీసుకెళ్లారన్నారు. తిరుగు ప్రయాణంలో బాధితురాలిపై అఘాయిత్యానికి ఒడిగట్టాడని తెలిపారు. మండలంలోని అంబులెన్సులు కూడా సరైన సమయంలో సక్రమంగా పనిచేయాలన్నారు. బాధితురాలికి న్యాయం జరిగేంత వరకు తాము ఉద్యమిస్తూనే ఉంటామన్నారు. అనంతరం ఎస్ఐ విజయ్ శ్రీనివాసరావు కలిసి ప్రస్తుత పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. బాధితురాలు న్యాయం చేస్తానని, ఇప్పటికే ఎలాంటి ప్రలోభాలు లేకుండా తగిన చర్యలు తీసుకుంటున్నానని ఎస్ఐ హామీనిచ్చారు. కార్యక్రమంలో నెల్లూరు అర్బన్ ఆశ వర్కర్ కార్యదర్శి పి.భాగ్యలేక, వింజమూరు ఆశ వర్కర్ల యూనియన్ లీడర్ పి.అరుణ, ఆశ కార్యకర్తల కోశాధికారి ఎస్.మధుసూదన్, మండల సిఐటియు ప్రధాన కార్యదర్శి మట్టి హరినారాయణ, ఎపి రజిక ఉత్పత్తిదారుల సంఘం జిల్లా కార్యదర్శి రేకలగుంట అంకయ్య, జిల్లా కమిటీ సభ్యులు మన్నూరు శివ, అంకయ్య, జిల్లా సభ్యుడు చిలకపాటి సుబ్బారావు, మండల కమిటీ సభ్యులు వెంకటాద్రి, మండల కార్యదర్శి చెరువుపల్లి శేషయ్య, ఆశ వర్కర్లు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న దుగ్గిరాల అన్నపూర్ణమ్మ



నెరవేరిన కోవూరు ప్రెస్‌క్లబ్ కల

ప్రజాశక్తి-కోవూరు

20 సంవత్సరాల నుంచి జర్నలిస్టుల కల నెరవేర పోతుంది కోవూరు శాసనసభ్యులు నల్లపరెడ్డి ప్రసన్న కుమార్ రెడ్డి సహకారంతో కోవూరు తాలూకా ప్రాంగణంలో మంగళవారం ప్రెస్ క్లబ్‌కు శంకుస్థాపన జరిగింది. ఎంఎల్ఎ నల్లపరెడ్డి ప్రసన్నకుమార్ రెడ్డి ఈ ప్రెస్ క్లబ్ శంకుస్థాపనకు తన తండ్రి నల్లపురెడ్డి శ్రీనివాసులు రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా లక్ష యాభై వేల రూపాయలు నగదు విరాళం అందజేశారు. మొదటి అంతస్తు గాను నలుబోలు వీర రాఘవరెడ్డి పేరున కుమారుడు నలుబోలు సుబ్బారెడ్డి నిర్మాణానికి తాను నిధులు అందజేస్తామన్నారు. కార్యక్రమంలో డిసిఎంఎస్ చైర్మన్ వీరి చలపతిరావు, రాష్ట్ర వ్యవసాయ సహాయక మండల సభ్యులు దొడ్డం రెడ్డి నిరంజన్ బాబు రెడ్డి, ఎఎంసి చైర్మన్ పచ్చిపల రాధాకష్ణారెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ మండల కన్వీనర్ నలుబోలు సుబ్బారెడ్డి, కోవూరు సిఐ రామకష్ణారెడ్డి, ఎస్ఐ వెంకటేశ్వరరావు, తహశీల్దార్ పద్మజ, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు వల్లూరు వెంకటేశ్వర్లు, జర్నలిస్టులు పెద్ది సాయిబాబు, కోటపూరి మధు, రమేష్, స్వర్ణ రాము, అనిల్, తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సమస్యను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కావలి

కావలి పట్టణం 31వవార్డు సుచేతనగర్‌లో నెలకొన్న తాగునీటి సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని టిడిపి కావలి నియోజకవర్గ ఇన్‌ఛార్జి మాలేపాటి సుబ్బానాయుడు పేర్కొన్నారు. మంగళవారం ఆయన ఆధ్వర్యంలో ఇదేమి ఖర్మ రాష్ట్రానికి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భగా ప్రజలతో మమేకమై వార్డులోని సమస్యలపై దృష్టి సారించారు. అక్కడి ప్రజలు తాగునీటికి తీవ్ర అవస్థలు పడుతున్నామని, రోడ్డు సౌకర్యం లేదని విన్నవించుకున్నారు. అందుకు స్పందించిన సుబ్బానాయుడు కాలనీ మొత్తం తిరిగి, తాగునీటికి వారు పడుతున్న అవస్థలను తెలుసుకున్నారు. వెంటనే మున్సిపల్ అధికారులు ఇక్కడి తాగునీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు. అలాగే అక్కడ రిపేరులో ఉన్న బోరు, కొళాయిలని తనసొంత నిధులతో మరమ్మతులు చేయిస్తానని వారికి హామీనిచ్చారు. ఈ సందర్భంగా అక్కడి ప్రజలతో ఇన్‌ఛార్జి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగు సంవత్సరాలైనా చేసిందేమీ లేదని, రోడ్లు అస్తవ్యస్తం చేసి ఇసుక, గ్రావెల్ రకరకాలుగా దోచుకోవటం సరిపోయిందని ఎద్దేవా చేశారు. కనీసం రోడ్డు వేసిన దాఖలాలు లేవని దుయ్యబట్టారు. గతంలో టిడిపి అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివృద్ధి తప్ప వైసిపి అధికారంలోకి వచ్చిన తర్వాత వీధి దీపాలు కూడా వేసిన పరిస్థితి లేదని తెలిపారు. రాష్ట్రంలో సైకోపాలన పోయి సైకిల్‌పాలన రావాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా పార్టీ ఉపాధ్యక్షులు మన్నవ రవిచంద్ర, యూనిట్ ఇన్‌చార్జ్ మంచాల ప్రసాద్, వార్డు అధ్యక్షులు మక్కిన హరిబాబు, ప్రధాన కార్యదర్శి మల్లికార్జున, మనోహర్, గొర్రెపాటి శోభన్, వెంగయ్య, చల్ల వెంకటేశ్వర్లు, వర్థినేని భాస్కర్, కూరపాటి మాల్యాద్రి, నలమోతు శ్రీనివాసులు, హరీష్, గొట్టిపాటి రాము, లింగంగుంట మస్తానయ్య, కంకణాల కృష్ణమూర్తి, మాలకొండయ్య, కంచర్ల పుల్లయ్య, నరేంద్ర, అల్లూరయ్య, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.


మాట్లాడుతున్న సుబ్బానాయుడు

సచివాలయంలో డిఎల్‌డిఒ తనిఖీ

ప్రజాశక్తి-విడవలూరు

మండల పరిధిలోని వావిళ్ల సచివాలయంలో కావలి డిఎల్‌డిఒ కనకదుర్గ భవాని మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. సచివాలయ సిబ్బంది పనితీరు మూమెంట్ రిజిస్టర్స్ హాజరు పట్టికలను పరిశీలించి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేయడంలో సచివాలయ వ్యవస్థ ముందంజలో ఉన్నారన్నారన్నారు. సిబ్బంది పనితీరు ఇంకా మెరుగుపరచుకోవాలని తెలియజేశారు. ఆమెవెంట సచివాలయ సిబ్బంది, తదితరులున్నారు.

పలుచోట్ల గడపగడపకు మన ప్రభుత్వం



ప్రజాశక్తి-మర్రిపాడు : మండలంలోని ఇర్లపాడు గ్రామ సచివాలయం పరిధిలోని పెగళ్లపాడులో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని మేకపాటి విక్రమ్ రెడ్డి నిర్వహించారు. ముందుగా ఎస్‌సి కాలనీలో వాటర్‌ప్లాంట్‌ను ప్రారంభించారు. అనంతరం ఎంఎల్ఎ ప్రతి ఇంటికి వెళ్లి ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి అందజేసిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ అన్ని అందాయా లేదా అని అడిగి తెలుసుకున్నారు. గ్రామంలో మీరు ఎదుర్కొంటున్న సమస్యలు ఉంటే తెలియ జేస్తే అధికారులతో చర్చించి సత్వరమే పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామ న్నారు. గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా అధికారులు, ప్రజా ప్రతినిధులను ప్రజల వద్దకే వెళ్లి వారికి సంక్షేమ పథకాలను వివరించడమే కాక సమస్యలను తెలుసుకుని పరిష్కరించేందు కు వీలు కలుగుతుందన్నారు. సామాజిక, ఆర్థిక అసమానతలను తొలగించి ప్రతిఒక్కరికీ ఆర్థిక తోడ్పాటును అందించే దిశగా సంక్షేమ పథకాలు దేశంలోనే ఏ రాష్ట్రంలో అమలు చేయని విధంగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని తెలిపారు. ఎస్‌సి కాలానీవాళ్లకు శ్మశానానికి దారి, పొలాల్లో వ్యవసాయ బోర్లకు కరెంట్ సౌకర్యం, హై లెవల్ కెనాల్‌లో ముంపునకు గురైన భూములకు నష్టపరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. ఎస్‌సిలకు గ్రామానికి దగ్గరలో రెండు ఎకరాల్లో ఇళ్ల ఫ్లాట్లను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. విద్య, వైద్యం, వ్యవసాయంపై ప్రత్యేక దృష్టి సారించి వారిని మరింత అభివృద్ధి చేసేలా అనేక కార్యక్రమాలను చేపడుతున్నారని, ప్రతి ఒక్కరూ వీటిని సద్వినియోగం చేసుకుంటు న్నారన్నారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ సుబ్బిరెడ్డి, సర్పంచ్ ప్రణవి, చెవులు శ్రీనివాసులు, బూదవాడ సర్పంచ్ హరిబాబు, నందవరం సర్పంచ్ రామ్మో హన్, వైసిపి నాయకులు ప్రతాప్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, కృష్ణప్రసాద్ రెడ్డి, మాజీ ఎంపిపి కోనంకి శ్రీనివాసులు నాయుడు, నాయకులు పాల్గొన్నారు.



ప్రజాశక్తి-బిట్రగుంట : బోగోలు మండలం విశ్వనాథరావుపేట పంచాయతీ సర్పంచ్ గండూరి మంజుల, ఉపసర్పంచ్ పెండ్లి వెంకటేశ్వర్లు, వైసిపి నాయకులు గండూరి శ్రీనివాసులు 'మా నమ్మకం నువ్వే జగన్' కార్యక్రమంలో భాగంగా మంగళవారం విశ్వనాథరావుపేటలోని ప్రతి గడపగడపకు తిరిగి కరపత్రాలను అందజేసి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు అతీతంగా జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతిఒక్క ఇంటికి ప్రభుత్వ పథకాలను చేరేలా వాలంటీర్ వ్యవస్థను తీసుకొని వచ్చిన ప్రభుత్వం వైసిపి ప్రభుత్వం అని, ప్రభుత్వ పథకాలతో లబ్ధి పొందిన ప్రతిఒక్క కుటుంబం రానున్న ఎన్నికల్లో భారీ మెజార్టీతో జగన్మోహన్‌రెడ్డిని గెలిపిస్తార న్నారు. కార్యక్రమంలో వార్డుమెంబర్ బొంత సుధీర్, కృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-జలదంకి : మండలంలోని అన్నవరంలో మూడో రోజు నిర్విరామంగా కొనసాగుతున్న మా నమ్మకం నువ్వే జగనన్న కార్యక్రమాన్ని జిల్లా ప్రచార విభాగం అధ్యక్షులు, మండల ఉపాధ్యక్షులు పాలవల్లి మాలకొండారెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామపంచాయతీలో గడపగడపకు వెళ్లి వాళ్ల అభిప్రాయాలు తెలుసుకొని వాళ్లకి అన్ని పథకాలు అందాయా.. లేదా.. తెలుసుకొన్నారు. ఏమైనా సమస్యలుంటే ప్రతిఒక్కరూ 8296082960 అనే నెంబర్‌కు ఇంటి నుండి జగనన్న ఫోన్ వాయిస్ వినిపించాలని తెలియజేశారు. కార్యక్రమం లో సచివాలయం కన్వీనర్ దామెర్ల దేవదాసు, ఆలూరి లక్ష్మీనరసారెడ్డి, వైసిపి నాయకులు గుమ్మిడి రమేష్, గృహ సారథులు కాకాని జగదీష్ మాధవ, వాలంటీర్లు దామెర్ల స్వాతి ప్రియా, వట్టికాల అనూష, కలిచేటి సుమంత్, రహీంబాబు, వార్డు మెంబర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.